ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 080 మంగళవారం 06-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి..

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల.. డిమాండ్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఏఐసీసీ పిలుపు మేరకు, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లోకి తీసుకుని ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్య మంలో భాగంగా అంబేద్కర్ సెంటర్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర చేపట్టి కలెక్టర్ కార్యాలయం వద్ద 'ఇండియా' కూటమి భాగస్వా మ్య పక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు, హుజూ రాబాద్ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్, ఇండియా కూటమి నాయకులు కలిసి కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఫ్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తక్షణమే తన పద వికి రాజీనామా చేయాలని తమ నిరసనను వ్యక్తం చేశా రు.అనంతరం ఇనగాల వెంక ట్రామ్ రెడ్డి, నాయకులు మాట్లా డుతూ, స్వయం ప్రతి పత్తి కలిగిన ఎన్నికల కమిషన్ వ్యవస్థను కేంద్రంలోని అధికార పార్టీ తన రాజకీయ ప్రయోజ నాల కోసం వాడుకుంటోందని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసేలా జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉ ందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ఎన్నికల సంఘం విఫలమైం దని మండిపడ్డారు. దేశంలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు జరగాలంటే ప్రస్తుత ఎన్నికల ప్రధాన అధికారి తప్పుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి, న్యూ డిమాక్రసీ జిల్లా కార్యదర్శి సున్నా అప్పారావు,టీజేఎస్ అధ్యక్షులు చిల్లా రాజేంద్ర ప్రసాద్,సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,వరంగల్ పార్ల మెంట్ ఇంచార్జ్ దుద్దిల్ల శ్రీను బాబు మరియు పల్లె శ్రీనివాస్ గౌడ్, పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి చైర్మన్, కిసాన్ కాంగ్రెస్, హనుమకొండ, కుడా చైర్మన్ గుండు సుధారాణి, డిసిసి మీడియా డ కమ్యూని కేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్, మరియు కూటమి నేతలు, వరంగల్ మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజీ రెడ్డి, టీపీసీసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, బత్తిని శ్రీనివాస్, కూచన రవళి, ఐ వై సి జాతీయ కో-ఆర్డినేటర్ గొట్టిముక్కల సాగరిక రావు, ఐఎన్‌టీయూసీ కూర వెంకట్, డీసీసీ, జనరల్ సెక్రటరీ, డీసీసీ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ కమిటీ కన్వీనర్, హనుమకొండ మారంరెడ్డి కౌటిల్ రెడ్డి, ఖుస్రూ పా, షా డాక్టర్ సెల్ అధ్యక్షులు శ్రవణ్, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ ఛైర్మన్ గోవిందు శ్వేత, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె.ఆర్. దిలీప్ రాజ్, మహిళా కాంగ్రెస్ వైర్మన్ బంక సరళ, సేవాదళ్ చైర్మన్ బొచ్చు చందర్, ఓబీసీ సెల్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజ్ ఉల్లా బేగ్, ఆర్ జి పి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ శనిగరం సుధాకర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ అరూరి సాంబయ్య,ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ కాసుబోజుల వేణుచారి, మరియు అన్నీ మండలాల అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి, ముప్పు శ్రీనివాస్, పొచంపల్లి రాజి రెడ్డి, వాసాల శ్రీనివాస్, కొలపాక చేరాలు (చందు), ఒంటేరు శ్రవణ్ కుమార్, పర్నెం మల్లా రెడ్డి, రేవూరి జలేంధర్ రెడ్డి, దుబాసి రాజేందర్, మూరావత్ లక్ష్మణ్ నాయక్, పెసరు రమేష్, ఎన్. మోహన్ గౌడ్, ఆర్. అశోక్ మరియు అన్నీ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము గౌడ్, పుట్ట తిరుపతి, జక్కుల సదానందం, కర్ర హరీష్ రెడ్డి, వస్కుల శ్రీనివాస్, గడ్డం అరుణ్, కొంక హరి బాబు, దువ్వ శ్రీకాంత్, నేదునూరి సునీల్, గొర్రె కిరణ్, బాషబోయిన శ్రీధర్ యాదవ్, సోమ కరుణ శ్రీ, మహమ్మద్ అజామ్, పోలు లక్ష్మీ నారాయణ, సీత శ్యామ్, భీమ వినయ్, ఫిరోజ్ ఖాన్, ఎండి.సమద్, బొమ్మ సురేష్, తోట రాజ్ కుమార్, సత్తు రమేష్, దొంగల కుమార్, గొపనబోయిన చందు, నాగపురి కరన్, ఎండి.బషీర్, ఎండి.కరీం, తడుక సుమన్, యర్ర మహేందర్, దొనికెన సుమన్, ఎక్కటి అశోక్ రెడ్డి, తాళ్లపల్లి సుధాకర్, కేతిడి దీపక్ రెడ్డి, బుస్స నవీన్, అర్కవత్ లక్ష్మణ్ నాయక్, పాలడుగుల ఆంజనేయులు, సయ్యద్ విజయ శ్రీ రజాలి లతో పాటు వివిధ విద్యార్థి, యువజన విభాగాలు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ డ మండ ల అధ్యక్షులు, ఆర్‌జీపీఆర్ఎస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొమురవెల్లి భాస్కర్..



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మూడోసారి ఏకగ్రీవంగా కొమురవెల్లి భాస్కర్ ఎన్నికయ్యారు, వైశ్య భవన్ లో ఎన్నికలు నిర్వహించుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులు గా కొమురవెల్లి రామ్మూర్తి , సెక్రటరీ గా పుల్లూరి రమేష్ , క్యాషియర్ గా కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్ , శ్రీ వాసవి మాత దేవాలయం చైర్మన్ గా చకిలం మారుతి, సెక్రటరీగా నార్ల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలి గా పల్ల అపర్ణల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి వ్యవహరించారు.... ఈ నూతన కమిటీ ల నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు...

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు సాయికీర్తన ఎంపిక..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

20వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ 2026 వరంగల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో మహాత్మ జ్యోతిరావు పూలే నర్సంపేట పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.అండర్--12 రన్నింగ్ అవిజ్ఞా -- తృతీయ స్థానం తేజస్విని తృతీయ స్థానం,అండర్--14 లక్ష్మీ ప్రసన్న -- తృతీయ స్థానం అండర్--16, 60 మీటర్లలో సాయికీర్తన ద్వితీయ స్థానం.600 మీటర్లలో సాయికీర్తన -- ప్రథమ స్థానం.600 మీటర్లలో జనని శ్రీజ -- తృతీయ స్థానం. 600 మీటర్లలో ప్రథమ స్థానం సాధించిన సాయికీర్తన జాతీయస్థాయికి ఎంపిక కావడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం.సాయి కీర్తనతో పాటు విజయం సాధించిన విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినం దనలు తెలిపారు.



జర్నలిస్టుల కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తాం : ఆది శ్రీనివాస్

(ప్రత్యక్ష సాక్షి, వేములవాడ)

వేములవాడలో నూతనంగా ఏర్పడుతున్న జర్నలిస్టుల కాలనీకి అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం తరపున కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సుమారు 60 మంది జర్నలిస్టులకు పట్టాలు రావడంతో నివాస గృహాల నిర్మాణానికి ముందుకు వచ్చిన నేపథ్యంలో కాలనీలో తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు తదితర సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల కాలనీలో నీటి సమస్యను పరిష్కరించేందుకు మూడు బోర్‌బావులు వేయాలని సూచించగా, వెంటనే బోర్లు వేయడంతో పాటు మోటార్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాల విషయంలోనూ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటున్నారని, అవసరమైన చోట స్తంభాలు ఏర్పాటు చేసి వైర్లు, వీధి దీపాలు బిగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

గతంలో విద్యుత్ స్తంభాల కోసం భారీ మొత్తంలో డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీసుకున్న సరళీకృత నిర్ణయాలతో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ సదుపాయం సులభతరమైందని ఆది శ్రీనివాస్ వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు కిలోమీటర్ పరిధిలో విద్యుత్ స్తంభాలు, వైర్లు ఉచితంగా అందించే విధానం అమల్లోకి వచ్చిందన్నారు. రైతులకు కూడా నిర్దిష్ట చార్జీలతో కిలోమీటర్ పరిధిలో విద్యుత్ స్తంభాలను ఉచితంగా ఏర్పాటు చేసే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే ఎన్పిడిసిల్ పరిధిలో సుమారు 2,800 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జర్నలిస్టుల కాలనీలో నిర్మాణం జరుగుతున్న ఇళ్లకు కూడా ఈ సదుపాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బోర్ల వద్ద త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్లు, స్ట్రీట్ లైట్లకు అవసరమైన విద్యుత్ సదుపాయాలను కూడా త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు.

పచ్చదనాన్ని పెంచాలి

జర్నలిస్టుల కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు వనమహోత్సవం నిర్వహించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. వేణుగోపాలస్వామి ఆలయానికి సమీపంలో, గుట్ట ప్రాంతం పక్కనే ఉన్న ఈ కాలనీ ప్రకృతి రమణీయ వాతావరణంలో ఉందని, ఇక్కడ పచ్చదనాన్ని పెంచితే నివాసానికి మరింత ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.

జర్నలిస్టులు ప్రభుత్వానికి--ప్రజలకు వారధి

జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు. దేశంలో జర్నలిస్టుల రంగానికి ఫోర్త్ ఎస్టేట్‌గా ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల గౌరవాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జర్నలిస్టుల అకాడమీ చైర్మన్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం, గౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు తమవంతు సహకారం అందించాలని కోరారు.

జర్నలిస్టుల కాలనీ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలి

కాలనీలో సుమారు 60 మంది జర్నలిస్టులు ఉండటంతో భవిష్యత్తులో సమస్యలను పరిష్కరించేందుకు ఒక అసోసియేషన్‌గా ఏర్పడాలని ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రతి సమస్య కోసం 60 మంది కలిసి అధికారులను కలవడం సాధ్యం కాదని, అందువల్ల అందరూ కలిసి ఒక సంఘంగా ఏర్పడి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కాలనీ నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్ కాశ శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ కుమార్, పట్టణ సీఐ వీరప్రసాద్, ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ శ్రీనివాస్, డి ఈ వెంకటరమణ, డి ఈ అనిల్, ఏ ఈ అరవింద్, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఎన్.టి బాబు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ తుమ్మనపల్లి జనార్దన్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సొసైటీ గౌరవ సలహాదారు రాపల్లి శ్రీనివాస్, కోశాధికారి దూలం రఘు, జాయింట్ సెక్రటరీ అమరగొండ కిషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నూగూరి మహేష్, సోదర యూనియన్ నాయకులు కొల్లూరి శ్రీనివాస్, జుట్టు మల్లేశం, మహ్మద్ రఫీ, మోకాళ్ళ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు కృషి చేసిన మహా నాయకుడు కాకా వెంకటస్వామి..



డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కాకా వెంకటస్వామి 97వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు రఘునాథ రెడ్డి పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాకా వెంకటస్వామి బడుగు బలహీన వర్గాలు కార్మికుల సంక్షేమం కొరకు జీవితాంతం పోరాడిన మహానేత, కాకా వెంకటస్వామి అని కాక ఆశయాలను కొనసాగించాలని అన్నారు కాక జయంతి సందర్భంగా పట్టణంలోని భగత్ సింగ్ నగర్ హాట్స్ ఏరియాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంతెన మల్లమ్మ, దాముఖ శిరీష, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, పల్లె శ్రీదేవి, కూతురు ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీసీఎల్ సెక్రటరీ చంద్రగిరి శ్రీనివాస్, జిల్లా స్పోక్స్ పర్సన్ అబ్దుల్ అజీజ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల రాజ్ కుమార,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్, పట్టణ కమిటీ నాయకులు కాసర్ల ప్రకాష్, బత్తుల శ్రీనివాస్, గోపు రాజం బత్తుల వేణు, ఎర్రబెల్లి రాజేష్,సృజన, ఏల్పుల సత్యనారాయణ, సీనియర్ ముఖ్య నాయకులు పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య, గోపతి రాజయ్య, బొద్దుల ప్రేమ్ సాగర్, పైడకుల శ్రీనివాస్, నాయకులు గంగయ్య, గోపతి చంద్రయ్య, కట్కూరి సత్యనారాయణ రెడ్డి, కుదిరి రామస్వామి, రామ్ సాయి, అనూష, దీప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ జర్నలిస్టుల కాలనీలో పక్షపాతం వద్దు: లాయక్ పాషా

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఘన సత్కారం..

(ప్రత్యక్ష సాక్షి, వేములవాడ)

వేములవాడ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటన సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యంలో పాత్రికేయులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. కాలనీ వద్దకు చేరుకున్న ప్రభుత్వ విప్‌ను పూలమాలలు, శాలువాలతో జర్నలిస్టు నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. అనంతరం జర్నలిస్టు కాలనీలో నిర్వహించిన సమావేశ వేదిక వద్ద ఇతర ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకపక్షంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వివాదానికి వేదికైంది. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ పరిధిలో మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో నిబంధనలను అతిక్రమించి ఫ్లెక్సీలను ప్రదర్శించడంపై టీయూడబ్ల్యూజే (హెచ్-143) ప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సభా వేదిక వద్ద ఆ వివాదాస్పద ఫ్లెక్సీని వెంటనే తొలగిస్తేనే తమ సంఘం సభ్యులంతా సమావేశంలో భాగస్వాములవుతారని, లేని పక్షంలో ఈ కార్యక్రమానికి పూర్తిగా దూరంగా ఉంటున్నామని, టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య తెగేసి చెప్పారు. ఆ ఫ్లెక్సీని తొలగించకపోవడంతో జర్నలిస్టులు తమ నిర్ణయానికి కట్టుబడి ఆ సమావేశానికి హాజరుకాకుండా దూరంగా ఉండిపోయారు. ఈ పరిణామాల అనంతరం లాయక్ పాషా, కొలిపాక నరసయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ఉన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జర్నలిస్టులందరినీ ఒకే విధంగా చూడాలని, ఏ ఒక్క వర్గానికో లేదా సంఘానికో ప్రాధాన్యం ఇస్తూ పక్షపాతంగా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు.

వేర్వేరు యూనియన్లు ఉన్నప్పటికీ జర్నలిస్టులందరి సమస్యలు, సంక్షేమ లక్ష్యాలు ఒకటేనని గుర్తుచేశారు. కాలనీ మౌలిక వసతుల కల్పనతో పాటు, ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు పొందని అర్హులైన పాత్రికేయులందరికీ ప్లాట్లు దక్కేలా చొరవ చూపాలని కోరారు. ఇదే విషయంపై లాయక్ పాషా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును కార్యక్రమ వివరాలను అడగగా మున్సిపల్ ఆధ్వర్యంలోనే జరుగుతున్నట్లు చైర్మన్ తెలిపినట్లు ఆయన వివరించారు. మున్సిపల్ కార్యక్రమంలో ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలను, ఫ్లెక్సీల ప్రదర్శనను ఎంతమాత్రం సహించేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి: దీపక్‌నగర్ ప్రాంతంలోని మాంటీసోరీ హైస్కూల్ లో ఆదివారం లయన్స్ క్లబ్ మందమర్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంనిర్వహించారు. ఈ శిబిరంలో లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్లు సోతుకు సుదర్శన్ రావు, పోలు శ్రీనివాస్, అధ్యక్షులు పెండ్యాల గౌతం, సెక్రటరీ ఎండి జాకీర్, ట్రెజరర్ బుర్ర ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ రత్న జానకి, డైరెక్టర్ సుజాత, డైరెక్టర్ కొక్కుల మధు, లయన్ ఆర్ సి తిరుపతి రెడ్డి, మంచిర్యాల లయన్స్ క్లబ్ బాలాజీ,పర్యవేక్షణలో వైద్య బృందం సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్ డైరెక్టర్ తుంగ పిండి రాజలింగు,ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆయన కూడా ఉచిత కంటి పరీక్షలను వినియోగించుకున్నారు.

వైద్యులు నిర్వహించిన కంటి పరీక్షల్లో 38 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి మంగళ, బుధవారాల్లో పి, సత్యనారాయణ లయన్స్ కంటి ఆసుపత్రి బెల్లంపల్లి లో ఉచితంగా కంటి ఆపరేషన్లునిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆపరేషన్ల కోసం వెళ్లే వారిని వాహనంలో బెల్లంపల్లి ఆస్పత్రికి ఉచితంగా తీసుకెళ్లి, తిరిగి తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు డిస్ట్రిక్ట్ చైర్మన్లు సోతుకు సుదర్శన్ రావు, పోలు శ్రీనివాస్ తెలిపారు. కంటి వైద్య శిబిరానికి అవసరమైన బెంచీలు, తాగునీటి వసతి కల్పించిన మాంటీసోరీ హైస్కూల్ యాజమాన్యానికి లయన్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మక్బూల్ అంత్యక్రియలకు అండగా నిలిచిన డాక్టర్ హకీమ్... మానవత్వానికి నిదర్శనం..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం పాత పోతంగల్ గ్రామంలో సోమవారం రోజున ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడంలో తానెప్పుడూ ముందుంటానని మరోసారి నిరూపించారు ప్రముఖ వైద్యుడు, సామాజిక సేవకుడు డాక్టర్ హకీమ్.

పోతంగల్ గ్రామానికి చెందిన మక్బూల్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబం నిరుపేద కావడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్ హకీమ్ వెంటనే స్పందించారు. మానవతా దృక్పథంతో మక్బూల్ కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉండటం మన బాధ్యత" అని ఆయన తెలిపారు.డాక్టర్ హకీమ్ చేసిన సహాయానికి మక్బూల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఆదుకున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. డాక్టర్ హకీమ్ సేవా గుణాన్ని గ్రామస్తులు, పెద్దలు కొనియాడుతున్నారు. వైద్య సేవలే కాకుండా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని అంటున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.

మంథనిలో అక్రమంగా పశువుల రవాణా.. డీసీఎం, 31 పశువుల స్వాధీనం..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వ్యాన్‌ను మంథని పోలీసులు పట్టుకుని, 31 పశువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని భట్టుపల్లి రోడ్డుపై సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అక్టోబర్ 5న ఉదయం సుమారు 4:00 గంటల ప్రాంతంలో భట్టుపల్లి రోడ్డుపై పోలీసులు రాత్రి పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో భూపాలపల్లి వైపు నుండి మంథని వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ (టూ 12 ఖణ 4009)ను ఆపి తనిఖీ చేశారు.

వ్యాన్‌లో 22 ఆవులు, 9 ఎద్దులు కలిపి మొత్తం 31 పశువులను ఇరుకుగా కట్టి, సరిపడా స్థలం, మేత, నీరు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. రవాణాకు సంబంధించిన యాజమాన్య పత్రాలు, పశువైద్య ధృవపత్రాలు చూపించకపోవడంతో



విచారించగా, వీటిని వధ కోసం తరలిస్తున్నట్లు తేలింది.

దీంతో సిద్దిపేటకు చెందిన మహమ్మద్ సద్దాం, కరీంనగర్‌కు చెందిన మహమ్మద్ రిజ్వాన్‌లను అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో వాహనాన్ని, పశువులను స్వాధీనం చేసుకుని, పశువులను భట్టుపల్లిలోని కపిల గోశాలకు సురక్షితంగా తరలించారు. ఈ ఘటనపై మంథని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన కృష్ణవేణి గోపి దంపతులు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి జగిత్యాలలో నివాస ముంటున్న మెట్ పల్లి వాస్తవ్యులు గుంటుక కృష్ణవేణ గోపి ప్రముఖ అర్కిటేక్ దంపతులు సోమవారం అక్షరాల యాభై ఒక్క వెయ్యి నూట పదహారు రూపాయలు 51,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది మెట్‌పల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాంహొహొమాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శ్రీ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం సహాయ కార్యదర్శి గంగుల ప్రసాద్,సాంస్కృతిక కార్యదర్శి వాసాల నరేష్,కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు మరియు అడెపు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చెస్ట్ సర్వే క్యాంప్.. విశేష స్పందన..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో సోమవారం ఉచిత చెస్ట్ సర్వే క్యాంపు నిర్వహించారు. తమ్మిచేరు కట్ట పిల్లల పార్క్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో ఈ క్యాంపుకు విశేష స్పందన లభించినట్లు కౌన్సిలర్లు పెంటరి రాజు, నూకల కమల్ లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన క్యాంపులో విశేష సంఖ్యల ప్రజల చెస్ట్ ఎక్రే టెస్టులు చేయించుకున్నారని వాడు తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ క్యాంపు 110 మంది టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధురి, ఎం ఎల్ హెచ్ పి లు ఆర్ శ్రావణి, జి అనూష, హెల్త్ అసిస్టెంట్ లు దామోదర్, స్వామి, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, ఏఎన్ఎంలు డి రమ, ఆర్ సంధ్య, వి అనురాధ, పి రేవతి, ఏ స్వరూప రాణి, బి రాధ, ఏ ఏ ఎం పి హెచ్ సి గద్దలపల్లి ను పాల్గొన్నారు.

మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాస వారోత్సవాలు.. పాల్గొన్న సర్పంచ్ సరిత..

కిషన్ ప్రత్యక్ష సాక్షి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించి పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై తల్లిదండ్రులకు, చిన్నారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీకళ, గ్రామ కార్యదర్శి స్వాతి, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గర్భిణులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలి

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి టియుడబ్ల్యూహొహొజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం జర్నలిస్టులందరికీ వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరుతూ మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలోహొముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు రాసి పంపించారు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డుల సదుపాయం కల్పించాలని, ఈజేహెచ్ఎస్ స్కీమ్‌ను పునరుద్ధరించి జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టీయూడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షుడు లక్కం మల్లేష్ యాదవ్ కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాటం నాగరాజుహొహొఎలగందుల గోపి గౌడ్‌హొహొబిజ్జరపు నవీన్, పుల్ల



శ్రీనివాస్ గౌడ్‌హొహొబండారి శివహొహొబిజ్జరపు రఘుహొహొమ్మడారపు మారుతి స్మరన్ బాబు నరేందర్ రత్నాకర్ , రాజశేఖర్‌హొహొసభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో 'అంగన్ మిలన్' కార్యక్రమం..



(ప్రత్యక్ష సాక్షి, వేములవాడ)

భారతీయ జనతా పార్టీ కొనరావుపేట మండల మహిళా మోర్చా ఆధ్వర్యం లో అధ్యక్షురాలు తీగల జయశ్రీ అధ్యక్షతన ధర్మారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 'అంగన్ మిలన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. బీజేపీ జాతీయ నాయకత్వ పిలుపు మేరకు గ్రామీణ స్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ కోనరావుపేట మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పట్ల అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పౌష్టికాహార పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వీరి పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. సమాజానికి వెన్నెముకగా నిలుస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు అజ్మీర వినోద్, శివంగాలపల్లి ఉపసర్పంచ్ పుట్ట లావణ్య, మల్కపేట్ వార్డ్ మెంబర్ ఆర్య రేణుక, ధర్మారం వార్డ్ మెంబర్ పొన్నం లక్ష్మి, నాయకులు జాప లక్ష్మి, మైలారం వెంకటేష్, ఆసారి అరుణ్, బోనాల మనోజ్, ఒగ్గు రుచిలతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, బాలింతలు, గర్భిణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక గనుల డిపార్ట్మెంట్ల సమస్యలపై ఏఐటీయూసీ మెమోరాండం

సింగరేణికి 59,000 కోట్లు బకాయిలను వెంటనే చెల్లించాలి



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి అన్ని గనుల డిపార్ట్మెంట్ల కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని మేనేజర్లకు డిపార్ట్మెంట్ అధికారులకుమెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కోల్ ఇండియాలోని కార్మికులందరికీ పి ఎల్ ఆర్ బోనస్ సాధించి పెట్టిన నాలుగు జాతీయ కార్మిక సంఘాలకు, అందులో పెద్దన్న పాత్ర పోషించిన ఏఐటీయూసీ సంఘానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరపున అభినందనలుతెలియజేశారు. పి ఎల్ ఆర్ బోనస్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన కీర్తిశేషులు టీ.బి. విటల్ రావు కు అభినందనలు తెలిపారు. ఆయన రష్యా పర్యటన సందర్భంగా అక్కడి కార్మికులకు అందుతున్న బోనస్ విధానాన్ని పరిశీలించి,భారతదేశంలోని కార్మికులకు కూడా బోనస్ అందే విధంగా పార్లమెంటులో చట్టం తీసుకురావడానికి కృషి చేశారని దాని ఫలితంగా ప్రారంభంలో రూ.300 నుంచి మొదలైన బోనస్ ప్రస్తుతం 2025-26 సంవత్సరానికి రూ.1,10,250/- వరకు కార్మికులకు అందుతున్న విషయాన్ని కార్మికులు గుర్తించాలని నాయకులు అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కె.ఎల్. మహేంద్ర మాట్లాడుతూ, సంస్థకు నష్టాలు వస్తే కార్మికుల వేతనాల్లో కోత విధిస్తామని ప్రభుత్వం చెప్పడం సరైన విధానం కాదని, సంస్థకు లాభాలు వస్తే ఆ లాభాల్లో కార్మికులకు కూడా వాటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారని గుర్తు చేశారు.ఏఐటీయూసీ ప్రధాన డిమాండ్లు సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.59,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. ఈ సంవత్సరం సింగరేణి సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి,అందులో 40% వాటాను కార్మికులకు అందజేయాలి.దీపావళికి ముందు పి ఎల్ ఆర్ బోనస్ ఇవ్వాలి,

తెలంగాణ జెన్కో, ట్రాన్స్కో నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లోని జెన్కో హెడ్ ఆఫీస్ ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, ఎగేటి రాజేశ్వరరావు, కల్వల శ్రీనివాస్ , పారిపెల్లి సంజీవ్ కుమార్, సృజన గీతిక బ్రాంచ్ నాయకులు సోమిశెట్టి రాజేశం. గోపతి సత్యనారాయణ ,పెద్ద పెల్లి బాన య్య, ములకలపల్లి వెంకటేశ్వర్లు, సివి రమణ, పిట్ కమిటీ, సేఫ్టీ కమిటీ, సభ్యులు కార్యకర్తలు ప్రేమ్లాల్, జి. రాంబాబు,

బి. రామన్న, సాదుల సంపత్, జువాది శ్రీనివాస్, ముద్దసాని కోటయ్య, మల్లేష్, తోట శ్రీనివాస్, సాధన వీణ ప్రభాకర్, డ్రైవర్ కుమారస్వామి, కన్నం వేణు, బైరి పోషాలు, ఊరకొండ శ్రీకాంత్, పున్నం శ్రీనివాస్, హేమచంద్ర, శెట్టి రాజేందర్,రామ్ రెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ విక్రమ్ సింగ్, తోటవెంకటస్వామిలు పాల్గొన్నారు.

కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకా వెంకటస్వామి జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కడారి తిరుపతి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ప్రజాసేవ, గ్రామీణాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు.కార్యక్రమంలో మండలంలోని ఎఎంసీ పాలక మండలి సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాకా వెంకటస్వామి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.



వికలాంగులకు అన్నదానం..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

దివంగత నేత కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కాక 97వ జయంతి సందర్భంగా సోమవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని మానసిక వికలాంగులు మరియు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆరేపల్లి రాహుల్, నీరాటి శంకర్, మాజీ సర్పంచ్ బొల్లం లక్ష్మణ్, కనుకుంట్ల శ్రీనివాస్, జొన్నాల రవీందర్, దొడ్ల దేవేందర్, దరాడే శ్యామ్, గడ్డం సతీష్ , చొప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు..

ఎక్కువైతే ముప్పే!



ఎండ మండిపోతున్నది. ఇలాంటి వేడి వాతావరణంలో చల్లచల్లని పానీయాలు తాగాలనిపిస్తుంది. ముఖ్యంగా, చెరకు రసం.. అమృతంలా కనిపిస్తుంది. అందుకు తగ్గట్టు అనేక ప్రయోజనాలనూ అందిస్తుంది. అయితే, వేసవితాపం నుంచి ఉపశమనం ఇస్తుందని గ్లాసులకు గ్లాసులు తాగేయడం ఏమంత మంచిదికాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐసీఎంఆర్ కూడా ఇదే చెబుతున్నదని అంటున్నారు. నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్, ఇంగ్లాండ్) సూచనల ప్రకారం.. పెద్దవాళ్లు రోజుకు 30 గ్రా. కంటే ఎక్కువ చక్కెరను తీసుకోవద్దు. 7 నుంచి 10 ఏళ్ల పిల్లలు 24 గ్రా. కంటే తక్కువగా, 4 నుంచి 6 ఏళ్ల పిల్లలు 19 గ్రా. కన్నా తక్కువగా చక్కెరను తీసుకోవాలి. ఆ పరిమితి దాటితే.. ఆరోగ్యానికి హానికరం. అయితే, 100 మి.లీ చెరకు రసంలో 13 నుంచి 15 గ్రా. చక్కెర ఉంటుందని పరిశోధనల్లో తేలింది. ఈక్రమంలో రోజుకు రెండుగ్లాసుల చెరకు రసం తీసుకున్నా.. 400 – 450 మి.లీ తాగినట్లే! ఈ లెక్కన శరీరంలోకి 45 – 50 గ్రా. చక్కెర చేరుతుంది. ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) కూడా ఇదే విషయం వెల్లడించింది.

పరిమితి ఉంటేనే..: చెరకు రసం ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలుచేస్తుంది. అయితే, పరిమితి దాటితే.. అనారోగ్యం కలుగుతుంది. చెరకు రసంలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్, ఐరన్, పొటాషియం, భాస్వరం, కాల్షియం, మెగ్నీషియం, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి.. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలతోపాటు మలబద్ధకాన్నీ నివారిస్తాయి. దంతాలు, ఎముకలకు బలాన్ని ఇస్తాయి. చెరకు రసం.. అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది.

సులభంగా.. ఏసీ శుభ్రం!



ఏటికేడు వేసవి ఉష్ణోగ్రతలూ పెరిగిపోతున్నాయి. దాంతో, ఫ్యాన్లూ కూలర్లు పక్కన పడేసి.. ఎయిర్ కండిషనర్లు కొనాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఒకప్పుడు ఉన్నత వర్గాలకే పరిమితమైన ఏసీలు.. ఇప్పుడు మధ్యతరగతి ఇళ్లలోనూ కొలువుదీరుతున్నాయి. అయితే, ఏసీలను ఎక్కువశాతం మంది ఏడాదిలో మూడునాలుగు నెలలు మాత్రమే వినియోగిస్తుంటారు. వేసవి ముగియగానే.. వాటిని ఆన్ చేయడమే మర్చిపోతారు. మళ్లీ మార్చి నుంచే.. ఏసీల వాడకం మొదలుపెడతారు. ఏసీని మళ్లీ వాడాలంటే.. మొదటగా దాన్ని క్లీన్ చేయాలి. నిజానికి ఆయా సంస్థల టెక్నీషియన్లతోనే ఏసీలను సర్వీసింగ్ చేయించుకుంటే మంచిది. అదనపు ఖర్చు ఎందుకని, మీరే క్లీన్ చేసుకోవాలని అనుకుంటే.. కొన్ని విషయాలను మాత్రం తప్పకుండా ఫాలో కావాలి. విండో ఏసీ, స్లిట్ ఏసీ.. రెండిటిలోనూ 'ఫిల్టర్' అత్యంత ముఖ్యమైనది. వీటితోనే ఏసీ బాగా పనిచేస్తుంది. మంచి కూలింగ్ రావాలంటే.. ఫిల్టర్ బాగుండాల్సిందే! అయితే, ఏసీ ఫిల్టర్లను శుభ్రం చేసేటప్పుడు కొందరు చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. దాంతో ఫిల్టర్లు దెబ్బతిని, పాడైపోతాయి. వాటిని బాగు చేయించాలంటే.. చాలా ఖర్చు కూడా! కాబట్టి, ఏసీ దెబ్బతినకుండా ఉండాలంటే తగిన సూచనలు పాటించాలి. ఏసీ ఫిల్టర్లను ప్రతి రెండు వారాలకు ఒకసారి శుభ్రం చేస్తుండాలి. ఇందుకోసం వాక్యూమ్ క్లీనర్‌ను వాడటం మంచిది. దీనికి సున్నితంగా ఉండే బ్రష్‌ను అటాచ్ చేసుకొని, ఫిల్టర్‌ను క్లీన్ చేసుకుంటే ఇట్టే శుభ్రమవుతాయి. గోరువెచ్చని నీటిలో తేలికపాటి డిటర్జెంట్ లేదా డిష్ సోప్ కలిపి ఫిల్టర్‌ను శుభ్రం చేయాలి. ఆ తర్వాత శుభ్రమైన నీటితో కడిగి.. గాలికి ఆరనివ్వాలి. ఒక స్ప్రే బాటిల్‌లో వేడినీళ్లు, లిక్విడ్ సోప్ కలిపి.. ఏసీ కాయిల్స్‌ను శుభ్రం చేయడానికి వాడుకోవాలి. దీంతో కాయిల్స్ పూర్తిగా శుభ్రమవుతాయి. ఏసీ నెట్‌పై పేరుకుపోయే దుమ్మూధూళిని తొలగించడంలో బ్లోయర్ లేదా వాక్యూమ్ క్లీనర్ సమర్థంగా పనిచేస్తుంది.

ఈ తప్పులు చేయకండి: ఏసీలను శుభ్రం చేయడానికి వాషింగ్ డిటర్జెంట్‌ను ఉపయోగించకూడదు. ఇది ఏసీ ఫిల్టర్‌ను దెబ్బతీస్తుంది. ఏసీ ఫిల్టర్ చాలా సన్నగా, సున్నితంగా ఉంటుంది. గట్టిగా ఉండే బ్రష్‌తో వీటిని శుభ్రం చేయాలని ప్రయత్నిస్తే.. అవి పాడయ్యే ప్రమాదం ఉంటుంది. బట్టలు ఉతికే బ్రష్ కూడా.. ఏసీ ఫిల్టర్‌కు హాని కలిగిస్తుంది. ఎక్కువ దారాలు ఉండే వస్త్రాన్ని ఉపయోగించినా.. ఏసీ ఫిల్టర్ దెబ్బతింటుంది. ఫిల్టర్‌ను శుభ్రం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. అది గోడకైనా, నేలకైనా తగిలితే.. ఏసీ ఫిల్టర్ పాడవుతుంది.

మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలకు బదులుగా ఈ డ్రింక్స్‌ను తాగండి..



చాలా మంది ఉదయం నిద్ర లేచిన వెంటనే తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. కొందరు రోజు మొత్తం టీ లేదా కాఫీలను అదే పనిగా తాగుతుంటారు కూడా. అయితే టీ, కాఫీలను మోతాదుకు మించి తాగితే ఆరోగ్యానికి చేటు చేస్తాయి. శరీరంలో కెఫీన్ స్థాయిలు పెరిగిపోతాయి. ఇది అనేక అనారోగ్యాలకు దారి తీస్తుంది. శరీరంలో కెఫీన్ పెరిగితే జీర్ణ సమస్యలు వస్తాయి. గుండె దడగా ఉంటుంది. బీపీ పెరిగిపోతుంది. రాత్రిపూట నిద్ర సరిగ్గా పట్టదు. ఇలా శరీరంలో అధికంగా ఉండే కెఫీన్ మనకు అనేక రకాలుగా హాని చేస్తుంది. అయితే టీ, కాఫీ తాగకపోతే ఎలా..? వాటిని తాగకుండా ఎలా ఉండగలం..? అని అనుకునే వారు ఇప్పుడు చెప్పబోయే పలు డ్రింక్స్‌ను తాగవచ్చు. వీటిని టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా సేవించవచ్చు. వీటిల్లో ఎలాంటి హానికర సమ్మేళనాలు ఉండవు. కనుక ఈ డ్రింక్స్‌ను తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

గ్రీన్ టీ..: టీ, కాఫీలకు బదులుగా గ్రీన్ టీని తాగడం అలవాటు చేసుకోండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. కమోమిల్, పెప్పర్ మింట్, మందార పువ్వులతో చేసిన హెర్బల్ టీలను సేవిస్తుండాలి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా ఈ పానీయాలను సేవించవచ్చు. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. వీటిల్లో కెఫీన్ ఉండదు. ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తాయి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా మచా టీని కూడా సేవించవచ్చు. ఇది ఆకుపచ్చ రంగులో ఉంటుంది. అంత ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. ఈ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని శక్తి స్థాయిలను పెంచుతాయి.

పసుపు టీ..: టీ లేదా కాఫీలకు బదులుగా పసుపు టీని కూడా తాగవచ్చు. కాస్త పసుపును నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. పసుపులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. పసుపు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానేలా చేస్తుంది. దాల్చిన చెక్క, యాలకులు, అల్లం వేసి తయారు చేసిన కషాయాన్ని టీ లేదా కాఫీకి బదులుగా తాగవచ్చు. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

కొబ్బరి నీళ్లు..: కొబ్బరి నీళ్లను కూడా టీ, కాఫీలకు మంచి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు. మీకు టీ లేదా కాఫీ తాగాలని అనిపిస్తే కొబ్బరి నీళ్లను ఒక గ్లాస్ తాగండి చాలు, ఎంతో మేలు జరుగుతుంది. ఈ నీళ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు పెరుగుతామన్న భయం ఉండదు. అలాగే కొబ్బరి నీళ్లను తాగితే శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గి చల్లగా మారుతుంది. ఇక టీ, కాఫీలకు బదులుగా వెజిటబుల్ జ్యూస్‌ను కూడా తాగవచ్చు. కీరదోస, నిమ్మ, టమాటా, బీట్‌రూట్, క్యారెట్ వంటివి వేసి జ్యూస్ తయారు చేసి తాగితే మంచిది. ఈ జ్యూస్ వల్ల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి కావల్సిన విటమిన్లు, మినరల్స్‌ను అందిస్తాయి. కనుక ఈ పానీయాలను మీరు టీ లేదా కాఫీకి బదులుగా సేవించవచ్చు. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.



వలయాలను వదిలించుకోండి



పెరుగుతున్న స్క్రీన్ టైమ్ వల్ల.. కళ్లు అనారోగ్యానికి గురవుతున్నాయి. ఎండలు, విటమిన్ల లోపం కూడా.. కళ్లకింద నల్లటి వలయాలకు కారణం అవుతున్నాయి. ఈ చిట్కాలు పాటిస్తే.. నల్లటి వలయాలు వదిలిపోతాయి. ఒక టీస్పూన్ నిమ్మరసానికి, కొద్దిగా కీరదోస రసం, చిటికెడు పసుపు కలిపి.. డార్క్ సర్కిల్స్‌పై అప్లయి చేయాలి. 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. అయితే, ఈ మిశ్రమం కళ్లలోకి పోకుండా చూసుకోవాలి. ఒక టీస్పూన్ శనగపిండిలో కొద్దిగా పసుపు, టమాట రసం వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని కంటి చుట్టూ అప్లయి చేసి.. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో రోజ్ వాటర్ ముందుంటుంది. రాత్రి పడుకునే ముందు రోజ్‌వాటర్‌ను కళ్లపై అప్లయి చేసి.. సున్నితంగా మర్దనా చేయాలి. దీనివల్ల డార్క్ సర్కిల్స్ తగ్గడంతోపాటు కళ్లకు చల్లదనం లభిస్తుంది. కాటన్ బాల్స్‌ను రోజ్ వాటర్‌లో ముంచి.. కళ్లపై పెట్టుకోవాలి. 10 నిమిషాల తర్వాత తీసేయాలి. ఇలారోజూ చేస్తే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. విటమిన్ ఇ నూనె, కొబ్బరినూనె, ఆలివ్ నూనె మూడింటినీ కలిపి రాత్రి పడుకునే ముందు.. కళ్ల చుట్టూ అప్లయి చేయాలి. వేళ్లతో సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. తెల్లారేసరికి చర్మం మరింత కాంతిమంతంగా కనిపిస్తుంది.

ఆలస్యం.. విషం!



'ఆలస్యం అమృతం విషం!'.. అనే సూత్రం భోజనం విషయంలోనూ వర్తిస్తుందని చెబుతున్నారు ఆహార నిపుణులు. ఉరుకుల పరుగుల జీవితాలు, రాత్రి విధులు, పార్టీలు.. ఇలా పలు కారణాల వల్ల చాలామంది రాత్రి భోజనాన్ని ఆలస్యంగా ముగిస్తున్నారు. ఇలాంటి అలవాటు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి భోజనం లేటైతే.. పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని చెబుతున్నారు. ఆలస్యంగా తినే ఆహారం.. త్వరగా జీర్ణమవ్వదు. దీంతో గ్యాస్, అసిడిటీ, కడుపుబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు ఎదురవుతాయి. ఇక ఇలా భోజనం చేసి, అలా పడుకొంటే.. నిద్రకు ఆటంకం కలుగుతుంది. జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. అర్ధరాత్రి భోజనం చేయడం కొందరికి అలవాటు. దీర్ఘకాలంలో ఈ అలవాటు గుండెకు హాని కలిగిస్తుంది. ఇక ఆహారం తీసుకోకపోవడం ఆలస్యమైతే.. జీవక్రియ మందగిస్తుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పెరగడం మొదలై.. ఊబకాయం బారినపడే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట కొవ్వులు, చక్కెరతో కూడిన ఆహారం ఎక్కువగా తీసుకుంటే.. పేగు క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం హార్మోన్ల అసమతుల్యతకూ దారితీస్తుంది. మానసిక ఒత్తిడి, డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలను తెచ్చిపెడుతుంది. కాబట్టి భోజనానికి, నిద్రకు మధ్య కనీసం మూడు గంటలైనా విరామం ఉండాలి. రాత్రి భోజనం తర్వాత ఓ 15 నిమిషాలైనా నడవాలి.



ఏ వడ్డీ మంచిది?

సంపాదన ఎంత పెరిగినా.. అప్పుల తిప్పలు మాత్రం తప్పడం లేదు. ఇంటి కోసమో.. కారు కొనడానికో.. వ్యక్తిగత అవసరాలకో రుణాలు తీసుకోవాల్సి వస్తున్నది. ఇలాంటి సందర్భాల్లో వడ్డీరేట్ల గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే.. ఈ వడ్డీరేట్లే రుణగ్రహీతలపై ఆర్థిక భారం పెరిగేలా చేస్తాయి. ప్రస్తుతం బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు.. రెండు రకాల వడ్డీ రేట్లను వసూలు చేస్తున్నాయి. అవి.. ఫిక్స్‌డ్ వడ్డీరేటు, ఫ్లోటింగ్ వడ్డీరేటు. అప్పులు చేయడంలో ఆరితేరినవారికి వీటి గురించి తెలిసినా.. కొత్తవారికి కొంచెం కొత్తగానే అనిపిస్తాయి. పూర్తిగా తెలుసుకుంటేనే.. ఆ తర్వాత ఆర్థికభారం పడకుండా కాపాడతాయి.

ఫిక్స్‌డ్ రేట్లు: ఈ వడ్డీరేట్లు ఎప్పుడూ స్థిరంగానే ఉంటాయి. లోన్ తీసుకున్నప్పటి నుంచి.. టెన్యూర్ ముగిసేవరకు వడ్డీరేటు ఒకేరకంగా ఉంటుంది. ప్రతినెలా చెల్లించాల్సిన ఈఎంఐ కూడా అంతే ఉంటుంది. కాబట్టి, నెలకు ఎంత ఈఎంఐ కట్టాలో ముందే అవగాహన ఉంటుంది. ముఖ్యంగా.. ఎక్కువ రోజులు టెన్యూర్ లోన్ల కోసం ఈ ఫిక్స్‌డ్ వడ్డీరేట్లు బాగుంటాయి.

ఫ్లోటింగ్ రేట్లు: ఇవి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటాయి. ఫిక్స్‌డ్ రేట్ల కంటే తక్కువగా ఉండే ఈ ఫ్లోటింగ్ వడ్డీరేట్లు.. దీర్ఘకాలిక రుణాలకు ప్రయోజనకరంగా ఉంటాయి. సుదీర్ఘకాలంలో వడ్డీరేటు తగ్గింపుల నుంచి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు, బెంచ్‌మార్క్ రేటు తగ్గినప్పుడు ఫ్లోటింగ్ రేటు కూడా తగ్గుతుంది. అంటే.. ఇంటి రుణంపై వడ్డీరేటు కూడా తగ్గుతుంది. దాంతో, నెలనెలా కట్టాల్సిన ఈఎంఐ కూడా తక్కువ అవుతుంది. అంతేకాదు, పలు బ్యాంకులు/ఆర్థిక సంస్థలు.. రుణాలను ముందస్తుగా చెల్లిస్తే పెనాల్టీని వసూలు చేస్తుంటాయి.

అదే.. ఫ్లోటింగ్: వడ్డీరేట్‌లో తీసుకున్న రుణాలకు ఈ సమస్య ఉండదు. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండానే రుణాలను ముందస్తుగా తీర్చే అవకాశం ఉంటుంది. అదే సమయంలో.. ఫ్లోటింగ్ వడ్డీరేట్లకు కొన్ని ప్రతికూలతలు కూడా ఉంటాయి. ఆర్బీఐ రెపోరేటు పెంచినప్పుడు, బెంచ్‌మార్క్ రేటు కూడా పెరుగుతుంది. అప్పుడు మీరు చెల్లించాల్సిన వడ్డీ రేటుతోపాటు ఈఎంఐ లేదా రుణ కాలవ్యవధి పెరుగుతుంది. ఇది.. తక్కువ ఆదాయ వర్గాలకు ఇబ్బందికరంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈఎంఐ డిఫాల్ట్ అయితే.. క్రెడిట్ స్కోరు తగ్గిపోతుంది. అందుకే ఫ్లోటింగ్ వడ్డీరేటుతో లోన్ తీసుకునేటప్పుడు అన్ని విషయాలూ ముందుగానే చూసుకోవాలి... ఈ రెండిట్లో ఏ వడ్డీరేటును ఎంచుకోవాలనేది వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా అప్పులు తిరిగి చెల్లించగలిగే సామర్థ్యం, రుణగ్రహీతల ఆర్థిక స్థోమతను బట్టి నిర్ణయాలు తీసుకోవాలి. దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నవారు, ప్రతినెలా చెల్లించే ఈఎంఐ మారకూడదని అనుకునేవారికి ఫిక్స్‌డ్ వడ్డీరేటు బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. బ్యాంకుల్లో వడ్డీరేట్లు తగ్గే అవకాశాలు ఉన్నప్పుడు, తక్కువ సమయంలోనే రుణాలు తీర్చేస్తామని అనుకునేవారు ఫ్లోటింగ్ వడ్డీరేట్లు ఎంచుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

సాధనతో సాధ్యమే



చిన్నప్పుడు చదివిన కుందేలు, తాబేలు పరుగు పందెం కథ గుర్తుంది కదా! నిర్లక్ష్యం ఎంత ప్రమాదమో ఆ కథ చెబుతుంది. అలాగే పట్టుదలే గెలుపుబాట అని చూపుతుంది. ఆ తాబేలు పరుగునే ఆదర్శంగా తీసుకుంది ప్రముఖ ఆంత్రప్రెన్యూర్ వినీతా సింగ్. సోనీ టీవీలో ప్రసారమయ్యే 'షార్క్ ట్యాంక్ ఇండియా' కార్యక్రమం జడ్జిగా కూడా సేవలు అందిస్తున్నది. చిన్నప్పటి నుంచి వినీతకు నడక అంటే ఇష్టం. మారథాన్ పరుగులో నిర్దేశిత సమయంలో లక్ష్యాన్ని అందుకోవాలని ఉండేది. వేగాన్ని, దూరాన్ని పట్టించుకోకుండా తన సామర్థ్యాన్ని పెంచుకోవడం కోసం చాలా కాలంగా ప్రయత్నిస్తున్నది. మొదట్లో చాలా సమయంపాటు నడిచేదట. కొన్నాళ్లకు నడక వేగం పెంచింది. ఇంకొన్నాళ్లకు పరుగు అందుకుంది. వారం వారం దూరాన్ని పెంచుకుంటూ పరుగు తీసింది. పదిహేడేండ్లుగా పరుగు ఒక కళగా సాధన చేసింది. ఇటీవల జరిగిన ముంబయి మారథాన్‌లో 42 కిలోమీటర్ల దూరాన్ని 3 గంటల 58 నిమిషాల 21 సెకన్లలో చేరుకుని 'ఔరా!' అనిపించుకుంది. 'జీవితంలో ఏదైనా సాధించాలనే ప్రయత్నంలో వెంటనే విజయాన్ని ఆశించడం తప్పు కాదు. అయితే, దానికి తగినంత సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. పరిస్థితులు అనుకూలించకపోయినా.. నిరుత్సాహపడొద్దు. అన్నిటినీ మించి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు' అని చెప్పుకొచ్చింది వినీత.

మంథనిలో ఘనంగా జి. వెంకట స్వామి జయంతి వేడుకలు..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో మంథని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు మాజీ ఎంపీ, ప్రముఖ దళిత నేత దివంగత జి. వెంకట స్వామి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు పట్టణంలోని జి. వెంకట స్వామి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించీ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఎగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ, "జి. వెంకట స్వామి గారు కార్మిక నాయకుడిగా, పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి విశేష సేవలు అందించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన జీవితాంతం కృషి చేశారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాకా అని అభిమానంగా పిలుచుకునే వెంకట స్వామి తెలంగాణ ఉద్యమంలోనూ, దళిత బహుజన ఉద్యమాల్లోనూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన ఆదర్శాలను నేటి తరం యువతకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిదండ్రులు..పిల్లలకు సమయం కేటాయించాలి : డాక్టర్ అనితా రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వ విద్యా లయం పాలక మండలి సభ్యు లు డాక్టర్ అనితా రెడ్డి హన్మ కొండ లోని ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్ ని సందర్శించి అక్కడ పిల్లలకు గుడ్ బిహేవియర్ బ్యాడ్ బిహేవియర్ మరియు , హైజినిక్ ఫుడ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడు తూ పిల్లలకు చదువుతో పాటు మంచి నడవడిక అవసరం అని, గుట్కా, మత్తు పదార్థాల వంటి చెడు అలవాట్ల బారిన పడవద్దని పిల్లలకు తల్లి దండ్రులు సమయం కేటాయిం చాలని, పిల్లలను గొప్పగా పెంచడం కాదని మంచి విలువలతో పెంచాలని అన్నారు, చిన్న తనం నుండి క్రమశిక్షణతో పెంచాలని అతి గారాబము చేయవద్దని అడిగిన వన్ని కొనివ్వడం చేయకూడదని ముఖ్యంగా సెల్ ఫోన్లకు పిల్లలు బానిస లుగా మారుతున్నారని దీని పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, పాఠశాల, కళాశా లకు పంపడం అంటే విద్య కోసం మాత్రమే కాదని మంచి నడవడిక, క్రమశిక్షణ, మంచి విలువలు నేర్పించి దేశానికి మంచి పౌరులుగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని, చిన్నతనం నుండే గుడ్ బిహేవియర్ బ్యాడ్ బిహేవియర్ అంటే ఏంటి ఎలా గుర్తించాలి, అలాంటి సంఘటనలు ఎదురై అలాంటి వారి బారిన పడితే ఎలా తాము రక్షణ పొందాలి వంటి విషయాలను సూక్ష్మంగా ఉదాహరణ లతో పిల్లలకు వివరించి అవగాహన కల్పించారు, ప్రేమ పేరు తో మోస పోవద్దని, అపరిచితుల పట్ల పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ చేశారు ఇవన్నీ కూడా మాట్లాడుకునే అంశాలని ముందు తల్లిదం డ్రులు, పిల్లలు గుర్తించాలని తరచు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ దీప, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు

సింగరేణి చరిత్రలో ఆయిల్ ఫామ్ తోటలు పెంపకం శ్రీకారం : జిఎం ఎన్. రాధాకృష్ణ

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి సింగరేణి చరిత్రలో తొలిసారిగా మందమర్రి ఏరియాలో ఆయిల్ పామ్ తోటల పెంపకం శ్రీకారం చుట్టారని సింగరేణి యాజమాన్యం వినూత్న హరిత అడుగులు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బొగ్గు తవ్వకాలు పూర్తయిన భూములను పునరుద్ధరించి, వాటిని పర్యావరణహితంగా, నిలకడైన ప్రయోజనాల కోసం వినియోగించే దిశగా మరో మహత్తర ఘట్టానికి శ్రీకారం చుట్టిందని సంస్థ సీ అండ్ ఎమ్‌డి డాక్టర్ బుధ ప్రకాష్ జ్యోతి దిశానిర్దేశంలో భాగంగా గనుల తవ్వకం ముగిసిన ప్రాంతాలలో వ్యవసాయం, వ్యవసాయ అటవీ ఉద్యానవన పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లు, జిఎం ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్, బి.సైదులు పర్యవేక్షణలోఈ మార్గదర్శకాలను అనుసరించి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ నాయకత్వంలో మూసివేసిన కె.కె-టు భూగర్భ గని ఆవరణలో ఆయిల్ పామ్ తోటల పెంపకం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ప్రారంభించారు.?135 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చరిత్రలోనే, బొగ్గు గనుల భూముల్లో ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని చేపట్టడం ఇదే ప్రథమం కావడం విశేషం. మందమర్రి ఏరియా నర్సరీ వెనుక భాగంలో సుమారు 2.00 హెక్టార్ల విస్తీర్ణంలో 285 మొక్కలతో ఈ ఆయిల్ పామ్ తోటను



నూతనంగా ఏర్పాటు చేశారు.

ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి శ్రీవాణి రాధాకృష్ణ, జి.ఎమ్. ఎస్.ఓ. జి.ఎల్. ప్రసాద్, శాంతిఖని గనుల ఏజెంట్ ఎస్. సంతోష్, కె.కె. గ్రూప్స్ ఏజెంట్ ఖాదిర్, కె.కె.ఓ.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ పివో డి. రాంబాబు, బెల్లంపల్లి రీజియన్ డీజిఎం అటవీ విభాగం హరి నారాయణలతో పాటు వివిధ విభాగాల అధిపతులు అధికారులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. బొగ్గు ఉత్పత్తితో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని, ఈ ఆయిల్ పామ్ పెంపకం ప్రాజెక్టు భవిష్యత్తులో ఇతర బొగ్గు గనుల ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా అధికారులు ఆకాంక్షించారు.

ఆర్టీసీ సేవలు మరింతగా విస్తరించాలి..

సర్పంచ్ కనుముల వెంకటేష్

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

నిర్మల్ డిపో నుండి బయలుదేరిన ఆర్టీసీ బస్సు ఖానాపూర్, మల్లాపూర్, రాయికల్ మీదుగా జగిత్యాల చేరుకుంటుండగా, జగిత్యాల డిపో బస్సు రాయికల్, మల్లాపూర్, ఖానాపూర్ ద్వారా నిర్మల్ చేరుకునే క్రమంలో గొర్రెపల్లి నుండి వేంపల్లి వెంకట్రావుపేట ప్రజలకు ఈ సేవలు అందకపోగా వారికి అసౌకర్యంగా ఉన్నాయి. కావున బస్సులు వేంపల్లి వెంకటరావుపేట మీదుగా వెళితే స్కూల్ పిల్లలు, వృద్దులు, దూరప్రాంతాల నుంచి ప్రయాణం చేసే అధికారులకు, అన్ని రకాల ప్యాసింజర్లకు సౌకర్యంగా ఉంటుందని , కావున నిర్మల్, జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్లు, కలెక్టర్ దయచేసి ఈ సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేయాలని మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరుగుతున్న ప్రజావాణిలో వెంకట్రావుపేట సర్పంచ్ కనుమల వెంకటేష్ దరఖాస్తు చేశారు.



కాక జయంతిని ఘనంగా జరుపుకున్న మంథని కాంగ్రెస్ పార్టీ



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరర్

పెద్దపల్లి జిల్లా మంథని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కేంద్ర మాజీ మంత్రి గుడిసెల వెంకటస్వామి (కాక) 97వ జయంతిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అయిలి శ్రీనివాస్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్ తదితరులు మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ని గుడిసెల వెంకటస్వామి అనే వారు కాకా వెంకటస్వామి ఆంధ్రప్రదేశ్ లోని పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు అని గుర్తు చేశారు.

తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని బుల్లెట్ గాయాల పాలవ్వడం జరిగిందని, మలి తెలంగాణ ఉద్యమంలో వారి పాత్ర ప్రత్యేకమైనదని సి డబ్ల్యూ సి తెలంగాణ గలాన్ని వినిపించినటువంటి వ్యక్తి కాక వెంకటస్వామి అని తెలిపారు.

నిజాం నిరంకుశ పాలన పై వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో సైతం వెంకటస్వామి భాగస్వాములైనరని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అరెల్లి కిరణ్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, మరియు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, దేవాలయ చైర్మన్,లు సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పితృపక్షాలను పురస్కరించుకొని పిండ ప్రదానాలు శ్రద్ధ తర్పణాలు..



ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

పితృపక్షాల సందర్భంగా గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాల లో సోమవారం విశ్వ గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ వారి ఆధ్వర్యంలో కొమరవెల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో విశిష్ట అతిథి తాళ్ల లక్ష్మీరాజ్యం హైదరాబాద్ వారి నిర్వహణలో పిల్ల ప్రధానాలు తర్పణాల కార్యక్రమం సహాయకులుగా అమర్నాథ్ నిర్వహించారు. గాయత్రి యజ్ఞాన్ని కాసం అశోక్ గుప్త నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో భక్తులు గాయత్రి పరివార్ సభ్యులు పరివార్ గౌరవ అధ్యక్షులు ఎల్ల గంగరాజు, మంచ గంగారం, నిత్యానందం, ఎర్రోజు నరసింహాచారి దంపతులు, కరీంనగర్ జగదీశ్వర్ దంపతులు, కొమురవెల్లి ప్రభాకర్ దంపతులు, తుక్కయ్య దంపతులు, అడిగే రవికుమార్, దక్షిణామూర్తి , కొమరవెల్లి లక్ష్మి, కమలాకర్ దంపతులు, జేమ్స్ స్కూల్ అధినేత చిన్నన్న కార్టూన్ ఈస్ట్, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదుపరి అన్నప్రసాద వితరణ జరిగినదని పరివార్ అధ్యక్షులు కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

బానయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరర్

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీ లో నివాసం ఉంటున్న మంథని ఆంధ్ర బ్యాంక్ ముందడ పాన్ షాప్ సీనియర్ వ్యాపారస్తుడు అసోసియేషన్ అధ్యక్షుడు బొజ్జ బానయ్య అలియాస్ (పాన్ షాప్ బానయ్య) సోమవారం ఉదయం మరణించగా వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, వారి వెంట బిఆర్ఎస్ నాయకులు పుప్పాల తిరుపతి, ఎస్.కె యాకూబ్, పాన్ షాప్ అసోసియేషన్ సభ్యుడు దామోదర్ వారి మిత్రులు తదితరులు పాల్గొన్నారు. వీరికి సంఘీభావంగా ఈరోజు మంథనిలో పాన్ షాపులు బంద్ చేశారు.



జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్సీ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి..

బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

రాబోయే వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్ర నియోజక వర్గ ఎమ్మెల్సీగా బీసీ ఉద్యమ నేత బలహీన వర్గాల ఆశాజ్యోతి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి ఏకగ్రీవంగా ఎన్నిక చేసే అవకాశం ఇవ్వాలని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను నిలబెట్టకుండా బీసీ ఉద్యమానికి బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ కు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నా మని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బలహీన వర్గాల సమస్యలు నిరుద్యోగ సమస్యలు విద్యార్థుల సమస్యలు కొరకు పోరాటం చేసే అవకాశానికి ఎమ్మెల్సీగా పట్టబద్రుల నియోజకవర్గం నుండి ఎలాంటి పోటీ చేయకుండా అన్ని రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలని బీసీ సంఘాల పక్షాన రాజకీయ పార్టీలను కోరడం జరుగుతుందని



తెలిపారు.. ఇలా బిసి ఉద్యమ నేతకు మద్దతు ప్రకటిస్తే బీసీల సంక్షేమానికి అన్ని రాజకీయ పార్టీలు కట్టుబడి ఉన్నాయని తెలుస్తుంది కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నాము..

మెట్‌పల్లిలో హార్ట్ ఫుల్ నెస్ ధ్యానోత్సవం వాసవి గార్డెన్ లో ప్రారంభం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షిహామెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి రెవిన్యూ డివిజన్ మెట్‌పల్లి పట్టణం లోసోమవారం వాసవి గార్డెన్ లో హార్ట్ ఫుల్ నెస్ ధ్యానోత్సవం మూడు రోజుల కార్యక్రమం ఘనంగా ప్రారంభం అయినది ఈ కార్యక్రమాని ముఖ్య అతిధిగా విచ్చేసిన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్‌హామరియుహామాఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రిహామా పాల్గొన్నారు ఉదయంగంటలు 6.30నుండి 7.30నిముషాల వరకు కొనసాగుతుందని ఈ నెల అక్టోబర్ 7వ తేది వరకు కొనసాగుతుందనిహామాధ్యానం వల్ల లాభాలు హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం లో రిలాక్సేషన్‌హామాక్లీనింగ్‌హామాప్రార్థనహామావిషయాల పై ట్రైనింగ్ అంశాలపై కాన్హా హార్ట్ ఫుల్నెస్ జోనల్ కో ఆర్డినేటర్ లక్ష్మీ నారాయణ శాస్త్రి రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ హైదరాబాద్‌హామాశిక్షణ ఇస్తున్నారు ఈ కార్యక్రమం లో కాన్హా జోనల్ కోఆర్డినేటర్ ప్రదీప్‌హామాజగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ మంచాల కృష్ణహామాప్రిసెప్టర్ లు దారం గోపిహామారాజ గోపాల్ మెట్‌పల్లి హార్ట్ ఫుల్ నెస్ అభ్యసీలు అల్లకట్టు సత్యనారాయణహామాపడిగేలా శ్రీనివాస్ దొంతుల పవన్ మహాజన్ నవీన్‌హామాహామాపెండెం శివానందంహామాకంటాల ఆనందంహామారమేష్ కన్నయ్య లక్ష్మీ కరుణ నీరజహామాపద్మ,రమహామాతదితరులుహామాపాల్గొన్నారు

పోతంగల్ విశాల సహకార సంఘం పరిధిలో ఖరీఫ్,వరి, ధాన్యం కొనుగోలు, కేంద్రం ప్రారంభం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో సోమవారం రోజున విశాల సహకార పరపతి సంఘం లి వారి ఆధ్వర్యంలో ఈరోజు వానాకాల, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. 2026 -27 ఖరీఫ్ పంట నూ ఏ గ్రేడ్ 2,461- బి గ్రేడ్ 2,441 గాను మద్దతు ధర ప్రోత్సహించడం జరిగింది ఇవి గాక రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 బోనస్ ను ప్రకటించడం జరిగింది.సన్న రకం ధాన్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏడు రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని కొన్ని నాణ్య ప్రమాణాలను చూపించడం జరిగింది ఎండిన వడ్లు తేమశాతం 17 శాతం గా ఉండాలి చెత్త మట్టి రాళ్లు 1 శాతం ఉండాలి. తక్కువ రకం మిత్రమా 5% పూర్తికాని ముడుచుకుపోయిన గింజలు మూడు 3 శాతం గా ఉండాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సందీప్



, మాజీ జడ్పిటిసి ఉప్పల శంకర్ , మాజీ ఎంపీపీ పవన్ , అగ్రికల్చర్ ఏ ఈ ఓ అరుణ్, సర్పంచ్ కల్లూరి సంధ్య బజరంగ్ , ఉపసర్పంచ్, నబి, కార్యదర్శి,పి. కేశ, వీరేశం, మార్కెట్ కమిటీ,చైర్మన్, గాయక్వాడ్, హనుమంతు, మాజీ సర్పంచ్, గంట్ల విట్టల్, మాజీ, ఏఎంసీ,చైర్మన్,నీరెడీ, గంగాధర్,సభ్యులు, పంజా బలరాం కార్యవర్గ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com